ఉయ్యాల సేవలో చంటిబాబు

విశాలాంధ్ర-జగ్గంపేట: జగ్గంపేట మండలం జె కొత్తూరు జాతరలో ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు ఉయ్యాల ఊగి అందర్నీ ఆశ్చర్యపరిచారు. జె కొత్తూరు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర నిర్వహిస్తున్నారు. జాతరలో భాగంగా అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వ హిస్తారు. గరగను అమ్మవారిగా భావించి గరగ పట్టుకుని అడపా వారి కుటుంబీకులు ఉయ్యాల ఊగుతారు. అలాగే నకిరెడ్డి కుటుంబీకులు అత్తింటి వారు కావటంతో వారు కుడా గరగ పట్టుకుని ఉయ్యాల ఉగుతారు. ఇలా అమ్మవారికి ఉయ్యాలా సేవ చేసేందుకు ఏర్పాటు చేసిన ఉయ్యాలలో ఎమ్మెల్యే గరగ పట్టుకొని ఊగారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు వైసీపీ నేత ఒమ్మి రఘురామ్, సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు ఉన్నారు. అలాగే జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

అల్లూరి సాక్షిగా మోదీని గద్దె దింపుదాం

కాకినాడ జిల్లా సీపీఐ పాదయాత్రలో తాటిపాక మధు

విశాలాంధ్ర-సామర్లకోట: విప్లవ వీరుడు, మన్యం పోరాటపులి బ్రిటిష్ వాళ్ళని గడగడలాడించిన విప్లవ వేగుచుక్క అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని తీసుకుని ఆయన సాక్షిగా మోదీ గద్దె దిగే వరకు సీపీఐ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సామర్లకోటలో సీపీఐ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సమితి పిలుపుమేరకు పట్టణంలో పాదయాత్ర జరిగింది. ముందుగా అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధు మాట్లాడుతూ మే 15 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేయలని ఆయన గుర్తు చేశారు. ఇంతకుముందే కాకినాడ జిల్లాలో సీపీఐ, సీపీఎం ప్రచార భేరీ ఐదు నియోజకవర్గాల్లో జరిగిందన్నారు. మోదీని చూస్తుంటే రోమ్ చక్రవర్తి గుర్తుకొస్తున్నారన్నారు. దేశంలో మణిపూర్లో అమాయక గిరిజనులు చనిపోతున్నారని అల్లర్లు చుట్టుపక్కల రాష్ట్రాలకు అల్లుకున్నాయని మరో ప్రక్క దేశ ఖ్యాతిని నిలిపిన క్రీడాకారులు రోడ్డున పడి రోదిస్తున్న ఈ అభినవ నీరో చక్రవర్తి మోదీకి ఏమి పట్టించుకోకుండా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారన్నారు. మోదీ దిగే వరకు సీపీఐ పోరాటం ఆపదని ఇప్పటికే దేశంలో సుమారు 20 ప్రతిపక్ష పార్టీలు చేయి చేయి కలిపి బీజేపీ హటావో దేశ బచావో అంటూ కార్యక్రమం నిర్వహిస్తున్నాయన్నారు. ఏఐటీయూసీ

జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, కాకినాడ జిల్లా పార్టీ కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎలిసెట్టి రామదాసు, వడ్రంగి పని వారి సంఘం నాయకులు యండమూరి సత్యనారాయణ, పాత బత్తుల సత్యనారాయణ, ప్రసంగి కృష్ణ, ప్రసింగి సుబ్రహ్మణ్యం, బర్లంక ప్రసాద్, కొచ్చర్ల సన్యాసిరావు, గానుగుల శ్రీనివాస్, సత్తిబాబు, పట్నాల శీను, గిరజాల సత్యనారాయణ భారీగా కార్మికులు పాల్గొన్నారు.

15న మహా ధర్నాను జయప్రదం చేయండి: తోకల ప్రసాద్

విశాలాంధ్ర-సామర్లకోట: వడ్రంగి పని వారి సంఘం ఏఐటియుసి అనుబంధం అధ్యక్షులు యండమూరి సత్యనారాయణ అధ్యక్షతన సామర్లకోటలో ఆదివారం ఉదయం విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షులు తాటిపాక మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సామర్లకోటలో గ్యాస్ కంపెనీ దగ్గర రైతు భరోసా కేంద్రం ఎదురుగా వడ్రంగి పని వారి సంఘానికి ప్రభుత్వం స్థలం మంజూరు చేసిందని, వారి సంఘ భవన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ నిధులు మంజూరు చేయాలని ప్రసాద్ అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కార్యాలయా నిర్మాణాలకు ప్రభుత్వం కొన్ని కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసిందని, అదే విధంగా వడ్రంగి పని వారి సంఘానికి కూడా నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని ప్రసాదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు క్లయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని సాధించేందుకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 15వ తేదీన కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహా ధర్నా జరగనున్నదని, ఈ మహా ధర్నాకు భవన నిర్మాణ కార్మికుల తరలిరావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. తాటిపాక మధు మాట్లాడుతూ అక్రమంగా స్థలాలను కబ్జా చేస్తున్న దళారులను అడ్డగించి, వారికి సరైన విధంగా గుణపాఠం చెప్పే విధంగా ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షించదగిన విషయం అని, ఆక్రమ కు గురైన లబ్ధిదారులకు సహకరించిన దవులూరి దొరబాబు దవులూరు సుబ్బారావు మున్సిపల్ అధికారి వారికి, తాసిల్దార్ వారికి వడ్రంగి పని వారి సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దిరెడ్ల సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎలిసెట్టి రామదాసు, పోతా బత్తుల సత్యనారాయణ, కొచ్చర్ల సన్యాసిరావు, గానుగుల శ్రీనివాసరావు, పేసంగి కృష్ణ, పేసంగి సుబ్రమణ్యం, పెమ్మాటి సత్తిబాబు, సిద్ధాంతలు సత్తిబాబు, బర్లంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

విశాలాంధ్ర-కాకినాడ: వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా ఎదగాలని కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా క్రీడా మైదానంలో ఆదివారం నుంచి ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించారు. 14 సంవత్సరాలలోపు బాలబాలికలకు 22 క్రీడాంశాల్లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 31వ తేదీ వరకు జరిగే వేసవి శిక్షణా శిబిరంలో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్స్, ఖోఖో, తైక్వాండో, రైఫిల్ షూటింగ్, స్విమ్మింగ్ వంటి క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. జిల్లా క్రీడామండలి సీఈవో షేక్ ఇమ్రాన్, చీఫ్‌కోచ్ బి శ్రీనివాస్‌కుమార్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు జార్జి, జిల్లా అధ్యక్షుడు రవిరాజ్, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-కొవ్వూరు: రైతులకు మద్దతు ధర కల్పించే విధంగా పూర్తి స్థాయిలో ఆర్బికెల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తామని సీఆర్డిఏ కమిషనర్, తూర్పు గోదావరి జిల్లా ప్రత్యేక అధికారి వివేక్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తో కలిసి ఆయన ఆర్బికే లను సందర్శించి, తదుపరి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ పర్యటన లో స్పెషల్ ఆఫీసర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, ఆర్డీవోలు ఎస్. మల్లిబాబు, ఏ. చైత్ర వర్షిణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, డి ఎస్ వో పి. ప్రసాదరావు, డి ఎం (సి ఎస్) వి. నాగార్జున రెడ్డి, ఇతర అధికారులు, రైతులు ఉన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: డీఎల్ ఎస్ ఎ కార్యాలయంలో ఆధునీకరించిన న్యాయ సేవా సదన్ సమావేశ మందిరాన్ని ఆదివారం ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు జడ్జి జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి ప్రారంభించగా, హైకోర్టు జడ్జి జస్టిస్ సిహెచ్. మానవేంద్రనాద్‌రాయ్, హైకోర్టు జడ్జి జస్టిస్ టి. మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత, డిఎల్ఎస్ఎ సెక్రెటరీ కె. ప్రత్యూష కుమారి, పలువురు న్యాయ మూర్తులు ఎమ్. నాగేశ్వర రావు, పి ఆర్ రాజీవ్, యూ యూ ప్రసాద్, శ్రీమతి ఎ. గాయత్రి దేవి లు , ఎస్పీ సిహెచ్. సుధీర్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, రాజమహేంద్ర వరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీ యు వి బి రాజు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు సొమ్ము కాజేసిన సైబర్ నేరగాళ్లు

విశాలాంధ్ర-రాజోలు: ఆరుగాలం శ్రమించి పండించిన పంట అకాల వర్షాలతో కర్షకుని కష్టం ప్రకృతి ప్రకోపానికి గురై నష్టపోగా.. మిగిలిన గింజలను అమ్మగా వచ్చిన నగదును బ్యాంకు ఖాతాలో వేసుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కాజేసిన ఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం చింతలపల్లిలో చోటు చేసుకుంది. రాజోలు మండలం చింతలపల్లికి చెందిన కౌలు రైతు శ్రీనివాస్ ఇటీవల ధాన్యం అమ్మగా వచ్చిన నగదు రూ.1,54,000 తన ఎస్బీఐ ఖాతాలో జమ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో కౌలు రైతు శ్రీనివాస్ కుమార్తె శ్రీదుర్గకు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి మీ నాన్న ఇన్సూరెన్స్ మీ పేరునా బదిలీ చేయాలి. మీ హెల్త్ కార్డ్ నుండి మీ అకౌంట్‌కీ అమౌంట్ వస్తుందని నమ్మించి మీ నాన్న ఫోన్ నంబర్ చెప్పమని అడిగారు. దీంతో ఆమె ఫోన్ నంబర్ చెప్పడంతో శ్రీనివాసరావు ఎస్బీఐ ఖాతా నుంచి 1,02,000 కాజేశారు. కౌలుకు ఇచ్చిన యజమానులకు డబ్బులు ఇవ్వాలనుకున్న సమయంలో సైబర్ నేరగాళ్లు తన నగదు కాజేశారని, అకాల వర్షాలతో పంటను కాపాడుకునే పనిలో ఉండగా తన కుమార్తె ద్వారా నగదు కాజేశారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కూలీలకు సరిపెడదామని ఉంచిన సొమ్ము లాగేయడంతో లబోదిబోమంటున్నాడు. రాజోలు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జి. పృథ్వీ తెలిపారు.

ధాన్యం రైతులకు సాయం అందించండి

విశాలాంధ్ర-ఆల మూరు: అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అల్లాడు తున్న వరి రైతులకు ధాన్యం ఆరబోసేందుకు ఉపాధి కూలీలతో సాహయం అందించాలని, అధికారులను ప్రాధేయ పడి అడుగుతున్నామని ఆలమూరు మండలం జొన్నాడ పిఏసిఎస్ చైర్మన్ తాడి మెహర్ ఆదిత్య రెడ్డి అన్నారు. పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆలమూరు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో దాన్యం రోడ్లపైనే రాసులుగా పోశారని, వాటిని ఆడబెట్టేందుకు రైతుల అభ్యర్థన మేరకు బరకాలు ఏర్పాటుచేసి ఉపాధి కూలీలతో సహాయం అందిం చాలని ఆయన అన్నారు. స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణం స్పందించాలని ఆయన కోరారు.

ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర-ఆలమూరు: ఆరుగాలం కష్టపడి పండించి చేతి కంది వచ్చిన పంట అకాల వర్షాల కారణంగా దెబ్బతినడం చాలా బాధాకరం అని, అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి భరోసా ఇచ్చారు..ఆలమూరు మండలం నవాబుపేట గ్రామంలో ధాన్యం రాశులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి రైతులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల వైకాపా కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, పిఠాపురం నియోజకవర్గ వైకాపా పరిశీలకులు డాక్టర్ చల్లా ప్రభాకర రావు, దియ్యన పెదకాపు, వై త్రిమూర్తులు, నాయకులు పాల్గొన్నారు.

స్వామి నగర్ అభివృద్ధి చేసింది కన్నబాబు

విశాలాంధ్ర-కాకినాడ రూరల్: ఏ ప్రభుత్వం వచ్చినా 42వ డివిజన్ స్వామి నగర్‌ని అభివృద్ధి చేయలేదని కేవలం ఎమ్మెల్యేగా కురసాల కన్నబాబు నాలుగు కోట్ల రూపాయలతో స్వామి నగర్‌ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని దీనిని సహించుకోలేక ఆరోపణలు చేయడం అవాస్తమని మార్కెట్ డైరెక్టర్ కోరాడ అరుణ, వైసిపి సీనియర్ నాయకులు కరాటే రాములు పేర్కొన్నారు. కాకినాడ 42వ డివిజన్ స్వామి నగర్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికే సమావేశంలో వారు మాట్లాడుతూ కొండ అప్పారావు అలియాస్ వినాయక గత టిడిపి ప్రభుత్వంలో పట్టాలు అమ్ముకున్న ఘనత వారిదేనని ప్రజాసేవ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కోరాడ దుర్గాప్రసాద్ పై ఆరోపణ చేయడం బాధాకరమన్నారు. సర్వేనెంబర్ 112 సచివాలయం ఎదురుగా ఉన్న స్థలంలో టిడిపి ప్రభుత్వంలోనే రెండు పట్టాలు మంజూరు చేసిన విషయం గుర్తు చేశారు. అలాగే అనేక సామాజిక స్థలాలు కబ్జా చేసిన ఘనత టిడిపి హయముల జరిగిందని ఆరోపించారు. అనంతరం పాలిక పుష్ప, ఎండ్రా లవలక్ష్మిలు మాట్లాడుతూ మమ్మల్ని బలవంతంగా ప్రెస్ మీట్‌లో మాట్లాడించి కోరాడ దుర్గాప్రసాద్ పై ఆరోపణ చేయమని వినాయక చెప్పారని తెలిపారు. అయితే గతంలో పట్టా కోసమే 50000 అడిగింది తీసుకున్నది వినాయకనే నని ఆరోపించారు.

సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కాకినాడ: జిల్లాలోని రైతులు వదంతులను నమ్మకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని.. ఒత్తిడికి గురికాకుండా ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఆందోళనకు గురై తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని.. గ్రామ వ్యవసాయ సహాయకునికి ఒక్క మాట చెబితే చాలు.. తక్షణం కొనుగోలుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. లేబర్, గన్నీ బ్యాగులు, రవాణా.. ఈ మూడు ధాన్యం కొనుగోలులో చాలా ముఖ్యమైనవని.. వీటికి ప్రణాళికాయుత ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో ఉన్నట్లు వివరించారు. పంట విస్తీర్ణంతో సంబంధం లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఈ-క్రాప్ బుకింగ్ ఉంటే సరిపోతుందన్నారు. రైతులు ఎలాంటి సహాయం కావాలన్నా.. ఫిర్యాదులు చేయాలన్నా 8886903611 జిల్లాస్థాయి కంట్రోల్ రూం నెంబరకు ఫోన్ చేయొచ్చన్నారు. వర్షాల వల్ల పంట పొలాల్లో చేరిన అదనపు నీరు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లిపోయేలా ఉపాధి హామీ పథకం కింద డ్రెయిన్లను శుభ్రపరుస్తున్నామని, పూడికతీతతో పాటు కలుపును తొలగిస్తున్నట్లు తెలిపారు. అవసరం మేరకు జేసీబీలు, ఇతర యంత్రాలను కూడా వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. సామర్లకోట మండలంలోని వీకే రాయపురం గ్రామ పరిధిలోని డ్రెయిన్లలో రూ. 5 లక్షల వ్యయంతో పూడికతీత పనులకు ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ డా. కృతికా శుక్లా వివరించారు.

అలుపెరగని యోధుడు అల్లూరి

విశాలాంధ్ర-సీతానగరం: అలుపెరగని పోరాట యోధుడు అల్లూరి సీతారామ రాజు అని సిపిఎమ్ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పలివెల వీర బాబు అన్నారు. సీతానగరం మండలంలో నాలుగు బొమ్మలు సెంటర్లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి 99వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పలివెల వీరబాబు. ప్రెసిడెంట్ సిద్ధి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, వడ్లమూరి సీతారామ రాజు, వేటూరి నానాజీ, కోసూరి నాగరాజు, కోసూరి త్రిమూర్తులు రాజు, జంపన సూరిబాబు, వడ్లమూరి రవి, కోసూరి సుబ్బరాజు, పైడిమల్ల రాజు, పెనుమత్స రాంబాబు, గంగారం, సంఘన చిన్న పోశయ్య పాల్గొన్నారు.

ఏలేశ్వరం: సీపీఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ వ్యవస్థాపక ధ్యక్షుడు కొసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో అల్లూరి సీతా రామ రాజు 100వ వర్ధంతి సందర్భంగా నగరవీధుల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం వినోద్ మిశ్రా కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ప్రముఖ హైకోర్టు న్యాయవాది చలపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన్యం దొర అల్లూరి సీతారామరాజు అనుచరులు గాము గంటన్నర మల్లు దొర కుటుంబీకులు హాజరయ్యారు. కొసిరెడ్డి గణేష్, హైకోర్టు న్యాయమూర్తి చలపతి, గాము సన్యాసమ్మ, చిన్నియమ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి ఆశయాన్ని సాధిద్దాం

గోపాలపురం: స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో తెల్ల దొరలతో వీరోచిత పోరాటం సలిపిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతా రామరాజు అన సీపీఐ న్యూ డెమోక్రసీ నాయకుడు పోరండ్ల శ్రీనివాస్ తెలిపారు. అల్లూరి సీతా రామరాజు 99వ వర్ధంతి సందర్భంగా దొండపూడి పంచాయితీ కార్యాలయం వద్ద గల అల్లూరి విగ్రహం దగ్గర న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సభకు మేడిశెట్టి అప్పారావు అధ్యక్షత వహించారు. .పి వై ఎల్, జిల్లా నాయకుడు ముక్కారెడ్డి పి ఓ డబ్ల్యుజిల్లా కార్యదర్శి కే .లత గ్రామ నాయకులు సుబ్బారావు నరసిమ్హదాసు తదితరులు అల్లూరికి నివాళులు అర్పించారు.

అల్లూరి చిత్ర పటాన్ని పార్లమెంట్‌లో పెట్టాలి

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: బ్రిటీష్ వారి బానిస సంకెళ్ళ నుండి మన్యం ప్రజలకు స్వేచ్ఛను అందించేందుకు పోరాటం సల్పిన మన్యం వీరుడు, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు తైలవర్ణ చిత్రాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయాలని క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు కోరారు. రాజమండ్రి క్షత్రియ సేవా సమితి, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎవి అప్పారావు రోడ్డులోని విప్లవ జ్యోతి అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద ఆయన 99వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ దాట్ల భాస్కరరాజు, కోసూరి సుబ్బరాజు, దాట్ల శ్రీధర్ వర్మ అండ్ బ్రదర్స్, ఓఎన్ జిసి కృష్ణంరాజు, రామకృష్ణంరాజు, భాను, విశ్వనాద రాజు, దంతులూరి సుబ్బరాజు, కలిదిండి వేణు, గైట్ కళాశాల రాజు, నాగ రాజు, కె సీతారామరాజు పాల్గొన్నారు.

పదిలో శ్రీ చైతన్య సత్తా

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: స్థానిక ప్రకాష్ నగర్ లో గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు శనివారం విడుదల లైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయ ఢంకా మోగించారు. సౌమ్య - 585 , శ్యామ్ సుజిత్ - 581, దత్త రేవంత్ - 575 , హర్షవర్ధన్ - 571 మార్కులను సాధించారు. ఎ.జి.ఎమ్ వై.ఎన్. శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల ఆర్.ఐ వై.రామాంజనేయులు పర్యవేక్షణ ఇతర ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే అద్భుతమైన ఫలితాలు సాధించినట్టు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సమ్మర్ క్యాంపు ఆరంభం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం దేవరపల్లి మెయిన్ స్కూల్ నందు దేవరపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో దేవరపల్లి చిల్డ్రన్స్ క్లబ్ పేరిట సమ్మర్ క్యాంపు ఉండవల్లి కృష్ణారావు సారథ్యంలో ఆదివారం ప్రారంభమైంది. దేశమును ప్రేమించుమన్నా దేశభక్తి గీతంతో క్యాంపు ప్రారంభమైంది. అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఉండవల్లి కృష్ణారావు ఆచంట సుభాష్ చంద్రబోస్ పప్పు వెంకట రామారావు ఎలమాటి సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు వై పైడియ్య పి శేషగిరి బండి సూర్య ప్రకాశ రావు మరియు మారిశెట్టి పోసి రత్న విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-గోకవరం: కొత్తపల్లి పంచాయతీ రాజుపాలెం గ్రామంలో సనాతన ధర్మ ప్రబోధనా సమితి ఆధ్వర్యంలో దాతలు సహాయంతో గ్రామస్తుల కృషితో పునర్నిర్మాణం చేపట్టిన దశరథరామ రామాలయం నందు శ్రీమతి తోట సంధ్యాదేవి పద్మనాభం పుణ్య దంపతులచే సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు విచ్చేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు,ప్రధాన కార్యదర్శి అక్షింతల రాజా, పోతాబత్తుల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఈదుపల్లి రామకృష్ణ, పాల్గొన్నారు.

మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-అనపర్తి: తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం చిన ద్వారపూడి లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలకొరిగిన పంట పొలాలను నల్లమిల్లి పరిశీలించి రైతుల సమస్యలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పార్టీ జిల్లా వాణిజ్య అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఎఫ్ఏకు ఘన సన్మానం

విశాలాంధ్ర-అమలాపురం: కాట్రేనికొన మండలం చెయ్యేరు గ్రామంలో జరిగిన శ్రీ ఉమా రామ లింగేశ్వర ఆక్వా సంఘం సదస్సులో చేయ్యేరు విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న గాలిదేవర సురేష్‌ని ఆక్వా రైతులు ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో కోనసీమ ఆక్వా సంఘం గౌరవాధ్యక్షులు త్సవటపల్లి నాగ భూషణం మాట్లాడుతూ పవర్ సబ్సిడీ మరియు ఆక్వా జోన్ చేసే విషయంలో విఎఫ్ఏలు కష్టపడి పనిచేశారని కొనియాడారు. పలువురు ఆక్వా రైతులు మాట్లాడుతూ ఈ ఫిష్ సర్వేలో 90 శాతం మంది రైతులకు కరెంట్ సబ్సిడీ వచ్చే విధంగా కృషి చేసిన కోనసీమ ఫిషరీస్ జెడి లాల్ మహ్మద్ విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్స్ అందరికీ ధన్యవాదములు తెలిపినారు.

నేడు యధావిధిగా స్పందన

విశాలాంధ్ర-అమలాపురం: ఈనెల 8వ తేదీ సోమవారం జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయిలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాలు యధావిధిగా జరుగు తాయని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందన హాలులో జిల్లాస్థాయిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్జీదారుల నుండి విజ్ఞాపనలు స్వీకరిస్తారని, అదేవిధంగా డివిజన్, మండల కార్యాలయాలలోను స్పందన కార్యక్రమాలు యధావిధిగా ఉంటాయని మరియు గ్రామ, వార్డు సచివాలయాల్లో మాత్రం మధ్యాహ్నం మూడు గంటలు నుండి సాయంత్రం ఐదు గంటల మధ్య అర్జీదారుల నుండి విజ్ఞాపనలు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-జగ్గంపేట: జగ్గంపేట మండలం మామిడాడ గ్రామ శివారున రహస్యంగా పేకాట ఆడుతున్న ఇద్దరిని పోలిసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ విద్యాసాగర్‌కు సమాచారం మేరకు అయన తన సిబ్బందితో వెళ్ళి పేకాట శిబిరం పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.2000/-లను నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ పేకాట రాయుళ్లను సోమవారం పెద్దాపురం కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

సేవా గుణం అలవర్చుకోవాలి: జక్కంపూడి

విశాలాంధ్ర-సీతానగరం: సేవా గుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని రాజా నగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో రాజంపేట గ్రామంలో సుమారు 30 లక్షలత అక్కిన ముని కోటేశ్వరరావు నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. దీనిలో భాగంగా కోటేశ్వరరావుకి శాలువా కప్పి సత్కరించి, కుళాయి తిప్పి తాగు నీరు విడుదల చేశారు. ఎంపీపీ జ్యోత్స్న, వైస్ ఎంపీపీ మధన్ మోహన్, మాజీ సర్పంచ్ కవల కృష్ణ మూర్తి, కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ హరిబాబు, శ్రీనివాస్ చౌదరి, చెరుకూరి వెంకటకృష్ణ జి మొదలగు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-కరప: అకాల వర్షాలకు పంట నష్టపోయి, అప్పుల ఊబిలోకి కూలిపోయిన కౌలు రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం కరప మండలంలో వివిధ గ్రామాలలో పర్యటించి రైతులను కలుసుకున్నారు. వలసపాకల, వేములవాడ, వాకాడ, వేలంగి, యండమూరు పడ్డిపాలెం, తదితర గ్రామాల్లో మొలకెత్తిన ధాన్యం రాశులను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ఆర్.బి కేల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో నష్టపోయిన ప్రతి రైతుకు మద్దతు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, మొలకెత్తిన ధాన్యాన్ని రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా పోరాడుతామని పిల్లి సత్యనారాయణమూర్తి రైతులకు హామీ ఇచ్చాడు. కాకర్ల బుజ్జిబాబు, సింహాద్రి, పేపకాయల సత్తిబాబు, గండి వెంకటేశ్వరరావు, రాంబాబు, స్వామి, దుర్గారావు, వీరన్న, గుళ్ళపల్లి శ్రీనివాసరావు, వాసంశెట్టి శ్రీను పాల్గొన్నారు.